

ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతతను చేకూర్చడంలో యోగాకి సాటి ఏదీ లేదు. యోగాభ్యాసం వల్ల సర్వరోగ నివారణకు దోహదం చేస్తుంది. యోగం అనగా శరీరం, మనస్సుల కలయిక. ఈ రెండే కలిసినప్పుడే చేసే యోగ సాధన మాత్రమే ప్రయోజనాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. ప్రతి రోజు యోగాసనాలు వేయడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ప్రస్తుతం మారుతున్న మానవ జీవనం శైలి వల్ల ఆయుష్షు అర్ధంతరంగా ముస్తున్నది. శరీరాన్ని కనీస పని లేకుండా కూర్చున్న చోట లేవకుండా సంపాదిస్తున్నా..ఆరోగ్యంపై శ్రద్ధ లేకుంటే ఎంత ఉన్నా..ఏం ఉన్నా అన్నీ సున్నా..వ్యక్తి పరిపూర్ణత్వాన్ని పొందాలంటే అది యోగా సాధనే సరైన మార్గం. యోగా వల్ల మానసిక ఉల్లాసం తోపాటు,ఏకాగ్రతలను పెంచుకోవచ్చు.యోగాసాధకులు కరోనా లాంటి మహమ్మారి నుంచి బయటపడ్డారంటే అతిశయోక్తి కాదు. అంతటి ప్రాముఖ్యత ఉన్నందువల్లే యోగాకురోజురోజుకూ ఆదరణ పెరుగుతు న్నది. నేడు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

- మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# యోగానందం

**నేడు ప్రపంచ యోగా దినోత్సవం**

- సర్వరోగ నివారణ సమాహారం
- రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ
- యోగా సాధనతో ఆరోగ్య, మానసిక ప్రశాంతత
- నేడు ఉమ్మడి జిల్లాలో పలు కార్యక్రమాలు



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి ఏటా జూన్ 21న జరుపుకొంటారు. 2014 సెప్టెంబర్27న భారత దేశ ప్రధానీ నరేంద్ర మోడీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుటకు ప్రతిపాదిం చారు. ఈ తీర్మాణాన్ని 193 ఐరాస ప్రతినిధులలో 175మంది మద్దతు ఇచ్చారు. తదనంతరం న్యూయార్క్, పారీస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలం పూర్, సీయోల్ సహా ప్రపంచవ్యాప్తంగా జూన్ 21న యోగా దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు.

**5వేల ఏండ్ల పూర్వమే..**

యోగా యొక్క మూలాలు 5000 సంవత్సరాల క్రితం ఉత్తర భారతదేశంలో కనుగొనబడ్డాయి. యోగా అనే పదం మొదట రుగ్వేదం అని పిలువబడే పురాతన పవిత్ర గ్రంథాల్లో ప్రస్తావించబడింది. వేదాలు సంస్కృతంలో రాయబడిన నాలుగు పురాతన పవిత్ర గ్రంథాల సమితి. యోగా తర్వాత 30నిమిషాల పాటు స్నానం చేయవద్దు. నీరు తాగవద్దు, ఆహారంకూడా తినవద్దు. అనారోగ్యం, శస్త్రచికిత్సలు లేదా -మిగతా3లో..

## వివస్త్రను చేసి జననాంగాలపై కారం పోసి..

- చెంచు మహిళపై అత్యంత పాశవిక దాడి
- పది రోజులుగా గదిలో బంధించిన వైనం
- నాగర్‌కర్నూల్ జిల్లా మొలచింతలపల్లిలో ఘటన ఆలస్యంగా వెలుగులోకి..

4

## నిందితులను కఠినంగా శిక్షిస్తాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు



గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

# భగీరథ సర్వే పూర్తి చేయాలి

- మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులు వేగవంతం చేయాలి
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 20 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని గ్రామాల్లో శనివారం వరకు మిషన్ భగీరథ తాగునీటి సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బిజినపల్లి మండలం వట్టెం, రంగారెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న మిషన్ భగీరథ తాగునీటి ఇంటింటి సర్వేను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. వట్టెం గ్రామ పంచాయతీ కార్యలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు గ్రామాల్లో సుమారు 80శాతం మిషన్ భగీరథ తాగునీటి సర్వే పూర్తైందని, శనివారం వరకు 100 శాతం సర్వే పూర్తి చేయాలని, సర్వే చేస్తున్న సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురి లబ్దిదారుల ఇండ్లను సందర్శించిన కలెక్టర్ వారితో మాట్లాడారు. మిషన్ భగీరథ నల్లాల ద్వారా తాగునీరు వస్తుందా లేక ఎన్నిసార్లు వస్తుంది, ఎంత సమయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు వృధా చేయవద్దని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వర్షకాలం సీజన్ ఆరంభమైనందున ఎప్పటికప్పుడు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ మంచిగా చేయించాలన్నారు. గ్రామంలో ఇంటి పన్ను వసూలు గురించి ఆరా తీశారు. అనంతరం వట్టెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను అందంగా, ఆదర్శంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి రోజు పర్యవేక్షించాలన్నారు. పాఠశాలలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోటు బుక్స్ పంపిణీ జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అదే విధంగా పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డీపీఓ కృష్ణ, డీఈఓ గోవిందరాజులు, ఇన్‌చార్జి సీఈఓ గోపాల్‌నాయక్ ఉన్నారు.



ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

## చదువుతో పాటు ఆరోగ్యం అవసరం

- లక్ష్య సాధనకు కృషి చేయాలిః కలెక్టర్ విజయేందిరా బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 20 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలోని మాడ్రన్ హైస్కూల్లో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ విజయేంద్ర బోయి హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్‌లను విద్యార్థులకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం అవసరమని ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు చక్కగా అర్థమవుతుందని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత మార్గంలో ఉండాలని, జీవిత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వారు భవిష్యత్తులో ఏం అవ్వాలనుకున్నారో ఏం చేయాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శంకర్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బాలుయాదవ్ బైకాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



గోడపత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ , అధికారులు

**గద్వాల ప్రతినిధి, జూన్ 20 ప్రభాతవార్త:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ స్పోర్ట్స్ పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు అపూర్వ చౌహాన్ తెలిపారు. గురువారం ఐడిఓసి లోని తన ఛాంబర్ లో క్రీడా పాఠశాలలకు సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎనిమిది నుంచి తొమ్మిది ఏళ్లలోపు బాలబాలికలు క్రీడా పాఠశాలల్లో నాల్గవ తరగతిలో చేరేందుకు గద్వాలలోని ఇండోర్ మైదానంలో ఈనెల 28న జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ పాఠశాలలో చేరేందుకు విద్యార్థులు 01.09.2015 నుండి 31.08.2016 మధ్యన జన్మించిన వారు మాత్రమే అర్హులన్నారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రము, ఒరిజినల్ తో పాటు రెండు జతల జిరాక్సు కాపీలతో పాటు 10 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సీబిలిటీ టెస్టు, వర్టికల్ జంప్, స్టాండింగ్స్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ త్రో 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్స్ 6.10మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 28న ఉదయం 8 గంటల వరకు సంబంధిత ధ్రువపత్రాలతో ఇండోర్ స్టేడియంలోని జిల్లా యువజన, క్రీడల అధికారికి రిపోర్టు చేయాలన్నారు. ప్రతి మండలం నుంచి కనీసం 15 నుంచి 25 మంది బాలబాలికలు ఎంపిక పోటీలకు వచ్చేలా సంబంధిత మండల విద్యాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు జూలైలో రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్కడ ఎంపికైన విద్యార్థులు క్రీడా పాఠశాలల్లో నాల్గవ తరగతిలో ప్రవేశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, జిల్లా యువజన క్రీడల అధికారి బి.ఎస్.ఆనంద్, ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, ఎంఈఓ సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 250మంది విద్యార్థులు ఐదు బాత్రూంలు..

- బాలికల ఇబ్బందులను వివరించిన రాజాపూర్ కస్తూర్బా హెచ్‌ఎం పావని
- స్పందించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ

**రాజాపూర్, జూన్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సందర్శించి సమస్యలపై స్పందించారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పావని పాఠశాలకు ప్రహరీ లేనందున పాములు సంచరిస్తున్నాయని, 250 మంది విద్యార్థులకు ఐదు బాత్రూంలే ఉన్నాయని విద్యార్థులు, తెల్లవారుజామున మూడున్నరకు నిద్రలేచి నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని, కరెంటు కష్టాలు కూడా ఇబ్బందులకు గురి చేస్తుందని, త్రాగునీరు కూడా లేదని మిషన్ భగీరథ పైప్‌లైన్ బిగించేలా చర్యలు తీసుకోవాలని పై అంతస్తులలో ఫ్లోరింగ్ లేదని కిటికీలు కూడా బిగించలేదని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ఆమె తీసుకొచ్చారు. పదో తరగతి పాఠశాల టాపర్ ఐశ్వర్యను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్ని సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. కార్యక్రమంలో రఘువీరారెడ్డి, రంగారెడ్డిగూడ ఎంపిటిసి భర్త శ్రీనివాస్‌నాయక్, నరహరి, గోపి కాంత్‌రెడ్డి, విక్రంరెడ్డి, వనపర్తి రమణ, నజీర్‌బేగ్, కాంత్‌రెడ్డి, శంకరయ్య, అల్లె నర్సిం లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## ప్రజల బాధ్యత, రక్షణే ధ్యేయం

- ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్



మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 20 ప్రభాతవార్త: జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్య లను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ జానకి ధరావత్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయం లో ఆమె బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన జానకి ధరావత్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో హర్షవర్ధన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉంటుందని, శాంతి భద్రతల విష యంలోను కఠినంగా ఉంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలి గించే విధంగా, విద్వేషాలను రెచ్చగొట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

**కలెక్టర్ జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ..**

మహబూబ్‌నగర్ ఎస్పీ గురువారం బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్ కలెక్టర్ విజయేంద్ర బోయి, మహబూబ్‌నగర్ జిల్లా జడ్జి పాపిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా వారి వారి కార్యాల యాల్లో ఆమె ప్రత్యేకంగా కలసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వారాంతానికి సర్వే పూర్తి కావాలి

- మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ఇంటింటి సర్వే నిర్వహించాలి
- సీజనల్ వ్యాధుల నివారణకు కార్యాచరణ ప్రణాళికా పకడ్బందీగా ఉండాలి : వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 20 ప్రభాతవార్త :** మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల జిల్లాలోని ప్రతి ఇంటింటికి తిరిగి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్న తీరు సమస్యలపై చేపడుతున్న సర్వే ఈ వారాంతం లోగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధి కారులు, ఎంపిఓ లను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడిఓలు, ఎంపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటికి సరిపడ స్వచ్ఛమైన తాగునీరు అందుతుందా లేదా అన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఇంటింటి సర్వే వేగవంతంగా చేసి వారాంతానికి పూర్తి అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓలు ఎంపీఓలు పంచాయతీ సెక్రటరీలకు ఇచ్చినటువంటి లక్ష్యాలు మాత్రమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సర్వే పూర్తి అయిన గ్రామము నుండి పంచాయతీ సెక్రటరీ ద్వారా నివేదిక అందజేయాలని సూచించారు.

**వ్యాధులు ప్రబలకుండా చర్యలు**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వాటిని నివారించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని మురుగు కాలువలను గుర్తించి అందులోని పుడుకుపోయిన మట్టి, చెత్తా చెదారాన్ని ముందుగా తొలగించాలని సూచించారు అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అందులో భాగంగా అంగన్వాడీ ఆశా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఎక్కడ నీటి నిలువ లేకుండా శుభ్రం చేయించాలన్నారు. ప్లాస్టిక్ బాటిల్ లు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి ట్యాంకులు కూలర్లలో నీటి నిల్వలు ఉంటాయని వాటిని తొలగించడమే డ్రై డే అని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నెలలు ఉండే చోట గాంభూజియా చేపలు ఆయిల్ బాల్స్ వదలాలని అదేవిధంగా దోమల నివారణకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని సూచించారు. ప్రతి నెలలో 1,11,21 వ తేదీలలో మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించాల్సి ఉంటుందని అందులో భాగంగా రేపు 21వ తేదీన జిల్లాలోని ప్రతి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకు శుభ్రం చేయకముందు ఒక ఫోటో శుభ్రం చేశాక ఒక ఫోటో తీసి పంపించాలని ఆదేశించారు. అవసరమైన చోట అవసరమైన మేరకు ట్యాంక్ లలో ఆలం కలపడం, క్లోరినేషన్ చేయడం వంటివి చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా పరిశుభ్రత లేకుండా వ్యాధులు ప్రభలిత అందుకు పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో హాజరు రిజిస్టరు ఉండాలని అందులో మల్టీ వర్కర్ల సంతకాలు కచ్చితంగా ఉండాలన్నారు. రేపటి నుండి తనతో సహా అదనపు కలెక్టర్లు, జడ్పి సీఈఓ, డిపిఓలు ఆకస్మిక సందర్శనలు చేస్తారని తెలిపారు. జడ్పి సిఈ.ఓ యాదయ్య, డి.ఎల్.పి.ఓ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతు పక్షపాత ప్రభుత్వం



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**మక్తల్, జూన్20 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వమని బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు డి. నరసింహారెడ్డి అన్నారు. దేశంలో రైతులు పండిస్తున్న దాదాపు 14 రకాల పంటలకు కనీసం మద్దతు ధరను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల బిజెపి ఆధ్వర్యంలో గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మక్తల్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మొత్తం 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను పెంచి రైతన్నకు భరోసాను కల్పించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా వరి పంటకు రూ. 117, కందులకు రూ. 550, వేరుశనగ రూ. 406, పొద్దు తిరుగుడుకు రూ. 520 లు పెంచడం జరిగిందన్నారు. దీంతోపాటు మినుములు, రాగులు, సజ్జలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలకు మద్దతు ధరలు పెంచడం జరిగిందన్నారు. అలాగే పీఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం మరిన్ని నిర్ణయాలను అమలు చేస్తుందన్నారు. సమావేశంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్నిస్వామి, కాచ్‌వార్ ఎంపిటిసి జి. బలరాంరెడ్డి, మాజీ సర్పంచ్ కుర్వ హన్మంతు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, జూన్20 ప్రభాతవార్త:** మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎఎన్ఎం పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో వచ్చే వివిధ రకాల వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు నులిపురుగుల వ్యాప్తి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలల విద్యార్థులకు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, విధుర్‌కుమార్, రామ్‌కిరణ్, మారుతి, మహేశ్వరిలతో పాటు, అంగన్‌వాడి టీచర్లు బస్లింగమ్మ, సువర్ణలు, ఆశా వర్కర్లు వెంకటమ్మ, పార్వతమ్మలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో యూనియన్ డే ఆఫ్ సెలబ్రేషన్‌లో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ వాడ మక్తల్‌లో యూనియన్ వ్యవస్థాపకులు తారక్‌నాథ్ వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్‌యూనియన్ నాయకులు భ్రమరాంబ, సునిల్, విశ్వేష్, బి.నర్సింలు, శ్రీనివాస్, నవీన్‌కుమార్, శ్రీబిందు, రవళి, వాకిటి రవికుమార్, వి.మధుసూదన్ (ఎస్‌బిఐ గంజ్‌రోడ్, ఎడిబి, జక్లేర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గోపాల్ ఉపాధ్యాయులు, శ్రీనివాస్‌రావు, రవిం దర్, వనజ, వార్డు యువకులు పాల్గొన్నారు.

## పశువుల సంత వేలం

**కోయిల్‌కొండ, జూన్20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పశువుల సంత వేలం నిర్వహించారు. పశువుల సంత వేళలను దక్కించుకోవడానికి గ్రామస్తులు చాలా మంది పోటీపడ్డారు. చివరకు గ్రామానికి చెందిన పి.శివకుమార్ 50,500లకు పాట పాడి వేలంను దక్కించుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పశువుల సంతలో గ్రామ పంచాయతీ నిర్ణయించిన మేరకే డబ్బులు వసూలు చేయాలని గ్రామ పంచాయతీ అధికారులు సూచించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బి. కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్‌గౌడ్, గ్రామస్తులు ఎం.రామస్వామి, ఆంజనేయులు, ఖాజా నవాజ్, విక్రమ్‌తేజ్‌గౌడ్, జి.శ్రీనివాసులు, డి.తిరుపతయ్యగౌడ్, జి. మనోజ్ కుమార్, పులి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమంలా నులిపురుగుల నివారణ చేపట్టాలి

**ఆత్మకూర్ జూన్ 20 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారి బాలబాలికలను ఆరోగ్యంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఉక ఉద్యమంలాగా చేపట్టాలని ఆత్మకూర్ మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవి కుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు విజ్ఞప్తి చేశారు గురువారం రోజు జాతీయ నులిపురుగుల నివారణ దొనోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి సమావేశాన్ని వారు ముఖ్య అతితులుగా హాజరయ్యారు తిప్పడంపల్లి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికిపలువురు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు హాజరై జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టే విషయంపై ప్రభుత్వాన్ని పలుసూచనలు చేశారు నేటి బాలలే రేపటి పౌరులు అనే చందంగాచిన్నారిబాలయ్య బాలికలనుతీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్లు రామకృష్ణ చిన్నయ్య ఆశ్విని కుమార్ నాగ లింగేశ్వర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి వైద్య సిబ్బంది హరీష్ సురేందర్‌గౌడ్ శ్యామల ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



బాల బాలికలకునులిపురుగుల నివారణచుక్కలు వేస్తున్న ఎంపీపీ శ్రీనివాసులు

# ఆరోగ్యకరమైన అలవాట్లు ఆనందకరమైన బాల్యం

### పిల్లలను నులి పురుగుల నుండి రక్షించండి : జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 20 ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన అలవాట్లతో బాల్యాన్ని ఆనందంగా గడపాలని, నులిపురుగుల బాధ నుంచి చిన్నారులను రక్షించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి కోరారు. జడ్చర్ల కేంద్రంలోని బాలుర పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అలాగే బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను నులి పురుగుల నుండి సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. తినే పదార్థాలపై మూతలు పెట్టాలి. పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్య రంగానికి అన్ని విధాలుగా సదుపాయాలను కల్పించి, రోగులకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోమెరుగైన వైద్యం అందిస్తుందని అన్నారు. ఆగస్టు 15 లోపు 53 వేల మంది ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు షూస్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.



విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

# నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

**ఉప్పునుంతల, జూన్ 20 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కొరటికల్ పాఠశాలలో అదేవిధంగా మండల కేంద్రంలోని బాలుర పాఠశాల విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015ల పిల్లలలో నులిపురుగుల ప్రివలెన్స్ రేట్ 60 శాతం నుంచి 2023లో పిల్లలలో నులిపురుగుల ప్రివలెన్స్ రేట్ 01%కు తగ్గిందని, ఇంతటి ప్రగతి సాధించడం ఉపాధ్యాయుల సహాయ సహకారాల వల్లనే సాధ్యమైందన్నారు. అదేవిధంగా నులిపురుగుల నివారణ ఆవశ్యకత గురించి వివరిస్తూ పిల్లల్లో నులి పురుగులు ఉంటే వారు బలహీనంగా ఉండి వయస్సుకు తగిన విధంగా ఎదుగుదల ఉండదన్నారు. అందుకే విద్యార్థినీ, విద్యార్థులు అందరూ నులిపురుగుల మంచి విముక్తి పొందడానికి ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలువేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కొరటికల్ పాఠశాల ఉపాధ్యాయులుమహ్మద్ బురాన్, రాజేష్, విఘ్నేశ్వరి, నరేష్, బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్, వైద్య సిబ్బంది దేవికబాయి, దేవి, శ్రీనివాసులు, వీణ పార్వతమ్మ, గెలువమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎన్‌సిడి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. లక్ష్మణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శరీరంలో నులి పురుగులు ఉండడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక, శారీరక ఎదుగుదల, చురుకుదనం మందగిస్తుందని అందుకని విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రలు విధిగా వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా.లక్ష్మణ్‌తో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎంలో సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి బిక్కులాల్, సిహెచ్ఓ అశోక్ ప్రసాద్, ఎంఎల్‌హెచ్ఓ మధునాయక్, సూపర్‌వైజర్ ప్రభావతి, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, ఏపీఎంఓ మధు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కొత్త నిరంజన్, పాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడ్, పోకల సతీష్, కల్పన, అనురాధ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**27న మాత్రల పంపిణీ:** 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం మండలంలో విజయవంతంగా నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో 3912 మంది విద్యార్థులకు గాను 3176 అందుకే ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. తిరిగి ఈనెల 27న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.



కొరటికల్ పాఠశాలలో నులిపురుగుల మాత్రల పంపిణీ

# నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

### చిన్నారులు బలహీనంగా ఉండొద్దు : మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్20 ప్రభాతవార్త:** చిన్నారులు బలహీనంగా ఉండకూడదని, భావి భారత పౌరులుగా ఆరోగ్యవంతమైన దేశంగా మన వంతు ప్రయత్నం చేద్దామని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాత పాలమూరులోని యుపిహెచ్‌సి కేంద్రంలో ఏర్పాటు చేసిన నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో చిన్నారులు నులిపురుగుల నివారణ మాత్రలు వేయించారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయించండని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులోనూ ప్రతి ఇంటికి తిరిగి సర్వే నిర్వహించి పిల్లలకు మాత్రలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కృష్ణ, డిఐఓ శంకర్, యుపిహెచ్ సిడిఆర్ రమ్య, టిబి డా.రఫీక్, పీహెచ్ఓ వెంకటేష్, కౌన్సిలర్ మైబు, హెల్త్ డిపార్టుమెంట్ ఆఫీసర్స్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి

**గద్వాల ప్రతినిధి జూన్ 20 ప్రభాతవార్త:** నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేవారు, నీట్ పరీక్షల్లో అవతవకలను వ్యతిరేకిస్తూ గురువారం స్థానిక పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మెడికల్ విద్యను చదవాలనుకునే విద్యార్థులకు ఆయా కళశాలలో ప్రవేశాల కోసం నీట్ పరీక్షను జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్నదని కానీ కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాల పరిస్థితి అగమ గోచరంగా తయారైందని విమర్శించారు. ఎన్టిఎ పరీక్ష నిర్వహించిన విధానంపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. మొదట ఈ పరీక్ష నిర్వహించే ముందు ఏ సిలబస్ ఉంటుంది పరీక్ష తేదీ గౌడ్ లైన్స్ ప్రకీతి వైపరీత్యాల ప్రత్యేక పరిస్థితులు ఉంటే అక్కడి విద్యార్థులకు ఎలా ఈ పరీక్షలు నిర్వహిస్తారు అనే అంశాలతో ముందే ఎన్టిఎ పరీక్ష విధానాన్ని నిర్ణయి స్తుందని కానీ ఈ సంవత్సరం నీట్ పరీక్ష సిలబస్ ఐదు నెలలకు ముందు విధానాలను నిర్ణయి స్తుందని, కానీ ఈ సంవత్సరం నీట్ పరీక్ష సిలబస్ ఐదు నెలలకు ముందే విధానాలను నిర్ణయించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎన్సిఆర్టి సిలబస్ నుండి కొన్ని మార్పులు చేశారని, ఆ మార్పులతో ఆయా రాష్ట్రాలలో ఏ విధంగా పరీక్ష నిర్వహించాలని, కనీసం రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థులకు కూడా ఎన్టిఎ తెలపలేదని అన్నారు. ఒకే పరీక్ష సెంటర్లో ఒకే సిరియల్ నెంబర్ ఉన్న ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు రావడం తీవ్ర అనుమానాన్ని కలిగిస్తుందని అన్నారు. ఎన్టిఎ పరీక్ష పూర్తి అయిన పది రోజుల వ్యవధిలోనేకి ఇవ్వాలని కాని ఇవ్వడానికి నెలరోజుల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు అభ్యం తారాలు తెలపడానికి కూడా పెద్ద సమయం ఇవ్వలేదని వెంటనే ఫలితాలు విడుదల చేయడంలో ఉన్న రహస్యం ఏమిటని ప్రశ్నించారు. నీట్ దేశంలో ఆయా రాష్ట్రాల పరిస్థితుల దృష్ట్యా గ్రామీణ పేద విద్యార్థుల దృష్ట్యా సరికాదని ఎన్ని అభ్యంతారాలు వచ్చినా కేంద్రం లెక్క చేయకపోవడమే ప్రస్తుత దుస్థికి కారణమన్నారు. సామాజిక న్యాయానికి పాతరేసి, రిజర్వేషన్ లను తుంగలో తొక్కి కోచింగ్ సెంటర్లకు విద్యార్థులను దోపిడికి గురి చేయడమే నీట్ యొక్క లక్ష్యంగా మారిందని విమర్శించారు. నీట్ పరీక్ష పత్రం లీకేజీ ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలోనే జరిగిందని, ఎన్టిఎ, ఉన్నతాధికారుల పాత్ర పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలని డిమండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దుచేసి గతంలో మాదిరిగానే ఆయా రాష్ట్రాలు పరీక్షను నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని డిమండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, వెంకటేష్ ,నరసింహ ,నరేష్, అంజి, తిరుపతి , రంగన్న తదితరులు పాల్గొన్నారు.





గద్వాల సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న నాయకులు

## నీట్ పరీక్షలపై సిబిఐ విచారణ జరపాలి : సిపిఎం డిమాండ్



అమరచింతలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ధర్నా

**అమరచింత జూన్ 20 ప్రభాతవార్త:** నీట్ పరీక్షలపై కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ గురువారం అమ రచింత మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు, బి వెంకటేష్ సిపిఎం మండల నాయకులు, అజయ్ మాట్లాడుతూ, 2024 మే లో నిర్వహించిన నీట్ పరీక్షలలో బీహార్ రాష్ట్ర పాట్నాలో 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 16 మందికి 720 మార్కులు వచ్చినందువల్ల కొందరు విద్యార్థులు 30 లక్షలు రూపాయలు పెట్టి ప్రశ్నపత్రం లీక్ చేశారని పేపర్ లీక్ కావడం వల్ల దేశంలో 20 లక్షల మంది విద్యార్థులు జీవితాలు ప్రశ్నార్ధకంగా మారిందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నాయకులు ఫోన్ టాపింగ్ పై సిబిఐ విచారణ జరపాలని అడుగుతున్న బిజెపి పార్టీ నీట్ పేపర్ లీకేజ్ పై ఎందుకు సిబిఐ విచారణ అడగడం లేదని వారు విమర్శించారు. కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వాన్నికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న నీట్ పేపర్ లీకేజ్‌పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా క్షశించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుచ్చన్న బెక్కం విష్ణు, తిరుమల శ్రీనివాసులు, రవి ప్రకాష్, కర్ణాకర్, మహమూద్, రాజశేఖర్, విష్ణు, సాగర్, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

**శ్రీరంగపురం జూన్ 20 ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రము తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నులిపురుగుల దినోత్సవంలో బాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాముడు మాట్లాడుతూ నులిపురుగుల సన్నని దారంలాగా పేగులకు అంటిపెట్టుకుని రక్తాన్ని పీలుస్తుం టాయని తెలిపారు. కలుషిత ఆహారం తినడం వల్ల మూడు రకాలైన నులిపురుగులు కడుపులో చేసే అవకాశముందన్నారు. జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ భోజనానికి ముందు, తర్వాత మలవిసర్జన తర్వాత సబ్బుతో , చేతులను శుభ్రం చేసుకోవాలని, విద్యార్థులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగపురం జడ్పిటిసి, వనపర్తి డిసిసి అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్, ఎంపిటిసి ఎల్లస్వామి, వైద్య సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భూత్పూర్‌లో ఎంపి డాక్టర్ మల్లురవికి ఘనస్వాగతం



**భూత్పూర్, జూన్ 20, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుంచి ఎంపిగా గెలిచి తొలిసారిగా శుక్రవారం భూత్పూర్ వచ్చిన డాక్టర్ మల్లురవికి భూత్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. డాక్టర్ మల్లురవి హైదరాబాద్ నుంచి గద్వాలకు వెళ్తూ భూత్పూర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మందడి నర్సింహ్మారెడ్డి, గోవర్ధన్ గౌడ్, లిక్కివిజయ్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, గద్దం ఎల్లప్ప తదితరులు ఎంపి డాక్టర్ మల్లురవిని శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

## చంద్రయ్య కుటుంబానికి రూ.5 లక్షలు చెల్లించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్20 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలో కాంట్రాక్టు వర్కర్ చంద్రయ్య విధులు నిర్వహిస్తూనే డ్రైనేజీలో దిగి చనిపోయాడని యాదయ్య కుటుంబానికి మున్సిపాలిటీ నుంచి రూ. 5 లక్షలు చెల్లించి ఆదుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఎనుగొండ గ్రామానికి చెందిన అతనికి భార్య బాలమ్మ, కూతురు, కుమారుడు ఉన్నారని నిరుపేద దళిత కుటుంబం కావడంతో చంద్రయ్య మీదనే ఆధారపడి కుటుంబం బ్రతుకుతుందని మున్సిపాలిటీలో విధుల్లో భాగంగా హౌసింగ్ బోర్డు కాలనీలో బుధవారం లెట్రిన్ పేరుకుపోవడంతో సరి చేయడానికి దిగిన చంద్రయ్య గుంతలోనే ప్రాణాలు కోల్పోయాడని పేర్కొన్నారు. అతని కుటుంబానికి మున్సిపాలిటీ నుండి రూ. 5లక్షలు చెల్లించాలని, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అతనికి రావాలసిన పిఎఫ్ ఇన్సూరెన్స్ బకాయిలు మొత్తం తక్షణం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్రనరసింహులు, నాయకులు బాలరాజు డిమాండ్ చేశారు. అతని కుటుంబానికి పీఎఫ్ ఖాతానుండి వచ్చే బెనిఫిట్స్ మాత్రమే ఇస్తామని అధికారులుచెప్పడం భావ్యంకాదని విమర్శించారు. చంద్రయ్య మృతదేహాన్ని మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్‌అలీ, సింగిల్ విండో డిసిసిబి అధ్యక్షులు కోరమోనివెంకటయ్య, బండమీదిపల్లి కౌన్సిలర్ యాదగిరి గౌడ్, పురుషోత్తం తదితరులు సందర్శించి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్‌ను సిఐటియు నాయకులు కలిసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి వర్కర్‌కు ఎస్‌బిఐ ఇన్సూరెన్స్, పోస్టల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పది లక్షలు చేయించాలని మున్సిపల్ అధికారులకు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

## వనపర్తి జిల్లా కలెక్టర్‌ను కలిసిన నేతలు



**కొత్తకోట జూన్ 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభిని గురువారం వనపర్తి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్ లోక నాథ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు అధికారిక బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ పూలబోకే శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. వనపర్తి జిల్లా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పాలనా పారదర్శకంగా ఉండాలని వారు కోరారు.

## ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోండి



**మల్దకల్ జూన్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపాల్ ఎం.రమేష్ లింగం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 2500 విలువ చేసి పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గి చదువు, పట్ల ఆసక్తి చూపడానికి అవకాశం ఉందని తెలియజేస్తూ పాఠ్యపుస్తకాల ద్వారా విద్యను అభ్యసిస్తే అవగాహనతో కూడిన విద్య అందుతుందని రాబోయే కాలంలో నిర్వహించే ప్రవేశ పరీక్షలలో అన్ని రకాలప్రశ్నలను సమాధానాలు రాయడానికి విద్యార్థులకు నైపుణ్యం పెంపొందుతుదని సూచించారు. కావున ప్రైవేటు కళాశాల వైపు విద్యార్థులు వెళ్లకుండా ప్రభుత్వ కళాశాలలో చేరి క్రమం తప్పకుండా వచ్చి ఉచిత విద్యను, ఉచిత పాఠ్యపుస్తకాలను, అనుభవజ్ఞుల అధ్యాపకుల సేవలు వినియోగించుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థానాలకు ఎదిగి వారి తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది. కావున మండలంలోని పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ ఆలస్యం చేయకుండా వెంటనే మల్దకల్ ప్రభుత్వ కళాశాలలో చేరి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి, గోవర్దన్ శెట్టి, తిమోతి, జయరాం, ఈప్తికర్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మందుల పంపిణీ



**భూత్పూర్, జూన్20, ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏడాది మొదలు 19ఏళ్ల మధ్య వయసున్న పిల్లలకు శుక్రవారం నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేయడంతో పాటు ఆయా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల చేత మందులను తినిపించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ చిన్నారులకు మందు బిళ్లలను తినిపించి ప్రారంభించారు. భూత్పూర్ పట్టణ కేంద్రంతో పాటు ఆయా గ్రామాలల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలలో, ఆంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు నులి పురుగుల నివారణ మందులు మధ్యాహ్నా భోజనానంతరం మందు బిళ్లల్ని తినిపించారు. మండలంలో 9717పిల్లలకు గాను 9231మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేసి వారికి తినిపించినట్లు ఆసుపత్రి సీహెచ్ఓ అయూబ్‌ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ సంధ్యాకిరణ్మయితో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్, సిహెచ్ఓ అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ జూన్20 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు వడ్డేవీధిలోని విద్యార్థిని విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేస్తూ 19 సంవత్సరాల వరకు బాలబాలికలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేసే అల్బెండజోల్ టాబ్లెట్‌ను ఉచితంగా పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని అంగాన్వాడీలు ప్రభుత్వాసుపత్రులు ఆశా వర్కర్లు ఉచితంగా పంపిణీ చేసే అల్బెండజోల్ టాబ్లెట్లను ప్రతి ఒక్కరికి చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రియాజుద్దీన్ ఉపాధ్యాయురాలు గీత, సరిత, శోభ తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**గద్వాల ప్రతినిధి,జూన్ 20 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలను చిన్నారులకు విద్యార్థులకు మింగించాలని జిల్లా అధికారులు జెడ్పి చైర్ పర్సన్ సరిత సూచించారు గద్వాల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల దినోత్సం కార్యక్రమంలో భాగంగా జెడ్పి చైర్ పర్సన్ సరిత హాజరై విద్యార్థులకు నులిపురుగుల అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలు,కళాశాలల్లో 1నుంచి 19 ఏళ్ల లోపు విద్యార్థులకు అల్బెండ్ జోల్ మాత్రలు మింగించాలన్నారు .ఇంటిదగ్గర ఉన్న చిన్నారుల,బాలలను గుర్తించి,అంగన్‌వాడీ ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలలలో విద్యార్థులకు మాత్రలు అందించాలని సరితమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు సత్యనారాయణ,ఎల్లప్ప,పులిపాటి వెంకటేష్ నాగేంద్ర యాదవ్ ,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,కొటేష్,కౌన్సిలర్లు టి.శ్రీనివాసులు,పూడూర్ కృష్ణ,పద్మ వెంకటేశ్వర రెడ్డి మనోజ్,జమ్మిచేడు రాము,కొత్త గణేష్ ,జిల్లా వైద్య అధికారిని డాక్టర్ శశికళ, మధుసూదన్‌రెడ్డి, రమేష్,శ్యామ్ సుందర్,పాఠశాల హెడ్ మాస్టర్ఇమ్మనేయిల్, అంగన్‌వాడీ టీచర్లు ,వైద్య సిబ్బంది ,పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యార్థులకు బస్సులు నడపాలి

**ఆత్మకూర్ జూన్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణం వరకు మన ప్రతి బస్సులో రావాణా శాఖ అధికారులు నడిపిస్తున్న నేపథ్యంలో అమరచింత నర్వ వరకు బస్సులు నడిపేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని భారత విద్యార్థి సమాఖ్య జిల్లాఅధ్యక్షులు కే రాఘవ డిమాండ్ చేశారు గురువారం రోజు ఆత్మకూరు పట్టణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్నప్పటికి అమరచింత నుండి నర్వవరకు బస్సులు నిలిపివేసిన రాష్ట్ర రవాణా శాఖ అధికారులు విద్యార్థుల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని తక్షణమే బస్సులు పున:ప్రాంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ప్రయాణం కొనసాగిస్తున్నామంటూ ప్రగల్బాలు పలుకుతున్నప్పటికి ఆత్మకూరు నుండి నర్వ వరకు బస్సులు వేళలకు లేకపోవడం చేత నర్వ నుండి అమరచింతకు ఆత్మకూరుకు విద్యనభ్యసించేందుకు వస్తున్న విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు విద్యార్థి సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ ఎల్లవేళలా అగ్రభాగన కొనసాగుతుందని ఆయన అన్నారు.రాష్ట్ర రవాణా శాఖ అధికారులు వనపర్తి డిపో మేనేజర్ మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తక్షణమే విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని బస్సుల రాకపోకలుకొనసాగించాలని లేని పక్షంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో ఎస్ఎఫ్ఐనిరవధిక ఆందోళనకార్యక్రమాలు చేపట్టేందుకు పూనుకుంటుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను నాగరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ కార్మికులకు సమగ్ర చట్టం అమల్లోకి తీసుకురావాలి

**వనపర్తి ప్రతినిధి జూన్ 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గృహ కార్మికులకు సమగ్ర చట్ట అమలులోకి తీసుకురవాలని గృహ కార్మికులు కోరారు. గృహ కార్మికుల దినోత్సవం ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర గృహ కార్మికుల యూనియన్ ఎం.ఎస్.ఐ జిల్లా కో ఆర్డినేటర్ జయ భారతి అధ్యక్షతన వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గృహ కార్మికులు బతుకుదేరువు కోసం ఇళ్ళలో పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తూయజమానుల ఇళ్ళలో పనిచేస్తూ దుర్భారా జీవనం సాగిస్తున్నారని అన్నారు. గృహ కార్మికులకు తెలంగాణలో మొత్తం 11 లక్షల మంది గృహ కార్మికుల హక్కులు సంక్షేమం కోసం యూనియన్ పని చేస్తుందని తెలిపారు. గృహ కార్మికులను కార్మికులుగా గుర్తించడం లేదని కార్మికుల పరిరక్షణ కోసం చట్టం అవసరమని,గృహ కార్మికులకు ప్రత్యేకచట్టం తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం,యజమానులు, కార్మికులు, ప్రతినిధులు, కలిసి గృహ కార్మికుల సంక్షేమం కోసం త్రిసభ్య సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రతి గృహ కార్మికులకు వారానికి ఒక్కరోజు సెలవు ప్రకటించాలని, ఈఎస్ఐపిఎఫ్ కల్పించాలని రోజుకి ఎనిమిదిగంటలు పని చేస్తున్నారని 12,000 కనీస వేతనం ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యాదయ్య, సత్యమ్మ, పార్వతమ్మ, మద్దమ్మ, గోవిందమ్మ, తార తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన ఎమ్మెల్యే

**అడ్డాకుల,జూన్ 20 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండల బలీదుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గౌని వెంకట్రామిరెడ్డికి హార్ట్ సర్జరీ జరగడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేగారెడ్డి తన స్వగ్రామానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, జి. ప్రవీణ్‌రెడ్డి, మన్యపురెడ్డి, ఎండి రసూల్, శ్రీనివాసులు, ఆంజనేయులు,దేవరాజుయాదవ్, ఆంజనేయులుగౌడ్, అంజియాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం

**మాగనూరు,జూన్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి చిన్న,సన్నకారు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మండల పరిధిలోని రైతులు ఒకే కుటుంబానికి చెందిన జాబ్‌కార్డు కలిగిన రైతులకు ఉపాధి హామీ పథకంలో వివిధ పండ్ల తోటలుపెంచుకోవడానికి అవకాశం ఉందని అలాగే గట్లపైన కొబ్బరి మొక్కలు, అల్లనేరెడు మొక్కలు, మునగ మొక్కలు పెంచుకోవడానికి అవకాశం ఉందని తద్వారా రైతుల ఆదాయం పెరిగి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. ఆసక్తి ఉన్న రైతులు గ్రామ పంచాయతీ కార్యదర్శికి గాని ఉపాధి హామీ సిబ్బందికిగాని వివరాలు తెలిపి పండ్ల తోటలు పెట్టుకోవడానికి 25వ తేదీలోగా దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు.

## రైతులకు రైతుబంధు సకాలంలో వేయాలి

**కోయిల్‌కొండ,జూన్ 20 ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై దాదాపుగా నెల రోజులు గడుస్తున్నా నేటివరకు రైతులకు సకాలంలో రైతుబంధు పడక పోవడంతో పెట్టుబడి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్లాబాద్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రమైన కోయిల్‌కొండలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులపై కరుణించి రైతు బంధు డబ్బులను వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం పదెకరాలు,పది ఎకరాలలోపు పై వారికి డబ్బులు పడతాయని రైతులను అయోమయానికి గురిచేయడం జరుగుతుందన్నారు. రైతులను అయోమయానికి గురికాకుండా ఎన్ని ఎకరాల వరకు రైతుబంధు డబ్బులు జమచేస్తారో స్పష్టతనివ్వాలని ఆయన సూచించారు. కోయిల్‌కొండ నుంచి కొత్లాబాద్ గ్రామానికిరాకపోకలు కొనసాగడానికివెంటనే ఉదయం, సాయంత్రం బస్సులను నడపాలని అధికారులను కోరారు. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలకు బస్సులు లేకపోవడంతో అవస్థలు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. వెంటనే ఆర్టీసి అధికారులు స్పందించి కొత్లాబాద్ గ్రామానికి బస్సులు నడపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ఏర్పాటు చేయాలి

**చిన్నంబావి,జూన్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి కుందేన రాజేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అంబులెన్స్ అందుబాటులో లేక బుధవారం వెలగొండ గ్రామంలో ఆర్టీసి బస్సు ఢీకొని తీవ్ర గాయాల పాలైన దేవని సాయమ్మ కొన ఊపిరితో దాదాపు రెండ గంటపాటు వెలగొండ బస్టాండ్‌లో ప్రాణాపాయ స్థితిలో అంబులెన్స్ కోసం వేచి చూడడం పలువురిని కలిచివేసిందని అందుబాటులో అంబులెన్స్ లేక రెండు గంటలు ఆలస్యంగా రావడంతో ఆమె పరిస్థితి విషమించిందని ఆయన పేర్కొన్నారు. వీపనగండ్ల, చిన్నంబావి ఉభయ మండలాలకు తక్షణమే అంబులెన్స్ లేదా108 వాహనాన్ని కేటాయించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు. వెంటనే 108 వాహనాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అంబులెన్స్ వాహనం కేటాయించకపోతే త్వరలోనే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# నులిపురుగల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



పిల్లలకు మాత్రలు వేస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ విద్యార్థులకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరు బయట ఆడుకున్నప్పుడు చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించడం వల్ల, బహిరంగ ప్రదేశంలో మల విసర్జన చేయడం వల్ల అపరిశుభ్ర పరిసరాల వలన నులిపురుగులు సంక్రమిస్తాయని, పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ ప్రభావంవలన రక్తహీనత,చురుకుదనం, పోషకాహర లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన కడుపునొప్పి, వికారం విరాచోనలు లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయన్నారు.నులిపురుగల నివారణ కోసం ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు అందరు తమవంతుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని, నేటి బాలలే రేపటిభావి భారత పౌరలని, వారి ఆరోగ్యాన్ని సంరక్షించుట మనందరి ఆరోగ్యకరమైన భావి భాతర సమాజాన్ని అందించాలనే నులిపురుగుల నివారణ కోసం ఈ మాత్రలు వేయాలన్నారు.మాత్రలు వాడటం వల్ల ఏమైన ఇబ్బందులు ఏర్పడితే దగ్గరల్లోని వైద్యాధికారికి వైద్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు.అనంతరం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు స్వయంగా పిల్లలకు కలెక్టర్ వేశారు.కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్‌లాల్, డీఈఓ గోవిందరాజులు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవినాయక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకట్‌దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత తదితరులు ఉనా న్నరు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్రమోహన్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి జూన్20 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి కర్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనతా ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టించుకోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ రోజు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు. ఈరోజు ఎవరైనా మాత్ర తిన కుండా మిగిలిపోయిన వారికి జూన్27 వ తేదీన ఇంటింటికి తిరిగి మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా సహా అనేక రోగాలను దరి చేరనియకుండా రక్షించుకోవచ్చని సూచించారు.

**పాఠశాలల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

ప్రతి ఒక్క చిన్నారికి నులిపురుగుల మాత్రలు వేసి రక్త హీనత నివారణకు కీషి చేయాని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం,నీటి పారుదల, విద్యుతల్ రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాను ఇచ్చిన మాటకు కట్టబడి పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ప్రధానంగా బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కీషి చేస్తా అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్టపాకుల మహేష్, జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, జిల్లా ఉప వైద్యధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులు వేగవంతం చేయాలి

**ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్,**



వట్టెం గ్రామ పంచాయతీ అధికారులతో సమావేశమైన కలెక్టర్

**బిజినేపల్లి,జూన్ 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లాలోని అన్ని గ్రామాల్లో శనివారం వరకు మిషన్ భగీరథ త్రాగునీటి సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మండలంలోని వట్టెం, రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ తాగు నీటి ఇంటింటి సర్వేను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. వట్టెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు గ్రామాల్లో సుమారు 80 శాతం మిషన్ భగీరథ తాగునీటి సర్వే పూర్తయిందని శనివారం వరకు 100 శాతం సర్వే పూర్తి చేయాలని సర్వే చేస్తున్న సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు లబ్దిదారుల ఇండ్లను సందర్శించిన కలెక్టర్ వారితో మాట్లాడారు. మిషన్ భగీరథ నల్లాల ద్వారా త్రాగునీరు వస్తుందా? ప్రతిరోజు ఎన్నిసార్లు వస్తుంది, ఎంత సమయం వస్తుంది అని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు వృధా చేయవద్దని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వర్షాకాలం సీజన్ ఆరంభమైనందున ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయించాని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ మంచిగా చేయించాలన్నారు. గ్రామంలో ఇంటి పన్ను వసూలు గురించి ఆరా తీశారు. అనంతరం వట్టెం జిల్లా పరిషత్ బాలకల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అందంగా, ఆదర్శంగా,ఆకర్షిణీయంగా తీర్చిదిద్దాలన్నారు.పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అదేవిధంగా పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పని చేయాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫాం, పుస్తకాలు అందజేత పూర్తయిందని, పాఠశాలల్లో ఇంకా ఏవైనా వసతులు కావాలన్నా వెంటనే పూర్తి చేయాలని అందుకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ కృష్ణ, డీఈఓ గోవిందరాజులు, ఇంఛార్జి సీఈఓ గోపాల్‌నాయక్, మండలస్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# చెట్లను తొలగించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**అడ్డాకుల,జూన్20 ప్రభాతవార్త:** విషపూరిత కోనోకార్పస్ చెట్లు తొలగించాలని అడ్డాకుల గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అడ్డాకుల పరిసర ప్రాంతాలలో హరితహారం పేరుతో అధికారులు ఫ్లై ఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా విషపూరిత కోన కార్పరస్ చెట్ల నుంచి వెలువడే విషవాయువుల వలన ప్రజలకు శ్వాసకోశ సంబంధిత ఆస్తమా వ్యాధులు వస్తాయని ఈ చెట్ల వలన ప్రజలకు హాని తప్ప ఎలాంటి ఉపయోగం లేదు. అందుకే చెట్లు తొలగించి ప్రజలకు ఉపయోగపడేటువంటి చెట్లు నాటాలని, చెట్లు తొలగించడానికి అడ్డాకుల మండల అధికారులను ఆదేశించే విధంగా చూడాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతలు కాపాడాల్సిన అధికారులు పర్యావరణం పేరుతో ప్రజలు అనారోగ్యాలకు హాని కలిగించే కొను కార్పస్ చెట్లు నాటి పెంచడం సరికాదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషవాయువు వెదజల్లే ఈ చెట్లు రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామ సుందరీకరణ కోసం గ్రామంలో ఉన్న ఎన్‌హెచ్ 44 బ్రిడ్జికి ఇరువైపులా చెట్లను నాటడమే కాకుండా గ్రామ పరిసర ప్రాంతాలలో నాటడం పురవీధుల గుండా నాటడం జరిగింది. ఈ చెట్ల వలన ప్రజలు భవిష్యత్తులో శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు కారణమయ్యేలా ఉంటాయని పరిశీలకులు అంటున్నారు. ఈ చెట్ల కాయలు కాసిన తర్వాత వాటి నుండి ముప్పొడి వచ్చి గాలిలో కలవడం ద్వారా మనుషులు పీల్చుకునే గాలినుండి శ్వాసకోసం సమస్యలు రావడం జరుగుతుంది. ఈ చెట్లు పెంచడం వల్ల గడ్డి జాతి మొక్కలకు హాని జరగడంతో ఇతర మొక్కలకు అన్ని జరగడం వల్ల వన్యప్రాణులకు ఆహారం దొరకడం చాలా కష్టంగా ఉంటుంది. ఈ చెట్లతో అందమైన గ్రామం దేవునికి తెలుసు కానీ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే అప్పుడు ఏ దేవుడు ముందరికి రాడని అంటున్నారు. అందుకే కొన కాస్పరస్ చెట్లను వెంటనే తొలగించాలని గ్రామ ప్రజలు, యువకులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి స్పందించి ఈ చెట్ల నుండి ప్రజలకు హాని కలుగుతుందనే విషయాన్ని తెలుసుకుని పరిశీలించి ప్రజల సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని మండల తహసిల్దార్, ఎంపిడిఓలకు సూచించారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి జిల్లా సంబంధిత అధికారులు కలిసి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని ప్రజలు తెలిపారు.

## గద్వాల్ మెడికల్ కళాశాలను సందర్శంచిన నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి, జడ్పి చైర్మన్ సరిత

**గద్వాల్ ప్రతినిధి,జూన్ 20 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను జెడ్పిచైర్ పర్సన్ ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితతిరుపతయ్యతో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి గురువారం పనులను పరిశీలించారు ఈసందర్భంగా అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.పనుల పురోగతిపై మిగులు పనులకు ఇంకా కళాశాలకు కావాలసిన నిధుల పట్ల పూర్తి వివరాలు ఎంపికి తెలిపారు. ఈ సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని మొదటి విడతగా ఎంబిబిఎస్ విద్యను అభ్యసించడానికి గాను 50 సీట్లు కేటాయించినట్లు అధికారులు ఎంపి మల్లు రవి,జెడ్పి చైర్ పర్సన్ సరితకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడి షనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వరరెడ్డి,మున్సిపాల్ చైర్మన్ కేశవ్,రాష్ట్ర మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, విజయ్,గంజిపేట్ శంకర్,ఇసాక్, గట్టు కృష్ణమ్మూర్తి, బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,నల్లారెడ్డి బిజ్వారంశ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



గద్వాల్ మెడికల్ కళాశాల పనులను తనిఖీ చేసిన ఎంపీ మల్లు రవి

## పిల్లలను నులిపురుగుల నుండి సంరక్షించండి

**● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**




**మక్తల్ టౌన్,జూన్ 20 ప్రభాతవార్త:** నులిపురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను నులి పురుగుల నుండి సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాలు గల పిల్లలకు ఆల్బెండజోల మాత్రలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతుందని అలాగే తల్లిదండ్రులు పిల్లల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు.తినే పదార్థాలపై మూతలు పెట్టాలి, పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్య రంగానికి అన్ని విధాలుగా సదుపాయాలను కల్పించి,రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందిస్తుందని అన్నారు.ఆగస్టు 15 లోపు 53 వేల మంది ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు షూస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.



# “యోగా”నందం

**(మొదటి పేజీ తరువాయి)**

ఏమైనా నా బెణుకులులూదా పగుళ్ల సంభవించినప్పుడు, యోగాభ్యాసం నుంచి దూరంగా ఉండాలి.నిపుణులను సంప్రదించిన తర్వాత తిరిగి యోగాను పునర్ప్రారంభించాలి.యోగా తర్వాత కఠినమైన వ్యాయామాలు చేయ రాదు.పతంజలి అనేగురువు యోగాశాస్త్ర పితామహుడు. ఆధునిక వ్యాయా మపద్ధతులు శరీరానికి కొంతమేలు చేయగలుగుతున్నా, ఆర్యోగం తో పాటు మానసిక ప్రశాంతతను చేకూర్చడంలో యోగాకి సాటి లేదు.

**ఆదాయంతో ఒత్తిడులు:** మానవ జీవితం చాలా వరకు యాంత్రికమైంది. పెరిగే ఆదాయంతోపాటు పెరుగుతున్న మానసిక ఒత్తిడులు మనల్ని తేలికగా వ్యాధులబారిన పడేస్తున్నాయి. ఇటువంటి సమయంలో కాస్త సమయం మన సంప్రదాయ ఆరోగ్య పద్ధతులకు కేటాయిస్తే ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతత కూడా మన సొంతం అవుతుంది. అలాంటి పద్ధతుల్లో మనం మొట్టమొదటగా చెప్పుకోవాల్సింది యోగానే. యోగాసనాలు చేయా లంటే ఎలాంటి ఖర్చు లేదు. ఇంట్లోనే చేయవచ్చు. ఇంట్లో చేస్తే ఫ్యాన్, ఏసీలుఆఫ్ చేసి చేయాలి. మంచిగాలి వచ్చేగది లేదా ప్రదేశాన్ని ఎంచుకో వాలి. ఒక చాప తేలికపాటి దుస్తులు ధరించి ఆసనాలు వేయాలి. యోగా సాధన చేయాలి.

**యోగా వల్ల లాభాలు:** యోగాసనం వల్ల కలిగే లాభాలు అనంతం. ముఖ్యంగా మనోజ్ఞానశక్తి పొందుతుంది. అనేక మానసిక బలహీనతలు తగ్గుతాయి.యోగా అనంతరంనాడీ వ్యవస్థలో సమత్యుతను పాటించపజేస్తుంది.తలనొప్పి,జలుబు, అజీర్ణం వంటి వ్యాధులు దూరమవుతాయి.

- **ఆందోళన, ఒత్తిడి, భయం తగ్గుతుంది**
- **గుండెను బలంగా చేస్తుంది**
- **దీర్ఘకాలిక రోగాలు, నొప్పి నుంచి ఉపశమనం**
- **డిప్రెషన్ తగ్గిస్తుంది**
- **మంటను తగ్గిస్తుంది**
- **రక్తప్రసరణ పెంచుతుంది.**
- **ఊబకాయాయాన్ని తగ్గిస్తుంది**
- **రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.**
- **ఎముకలను బలంగా చేస్తుంది**
- **నిద్రలేమిని తరిమికొడుతుంది**
- **మలబద్ధకాన్ని నయం చేస్తుంది**
- **మతిమరుపు వ్యాధిని తరిమేస్తుంది**
- **టైప్ -2 మధుమేహాన్ని ప్రభావవంతంగా ఎదుర్కొంటుంది.**
- **నేను ఏదైనా చేయగలననే ఆత్మస్థైర్యం పెరుగుతుంది.**

**జడ్చర్లలో 500మందితో యోగా..:** జడ్చర్లలోని మినీ స్టేడియంలో ప్రపంచ యోగా దినత్సోవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఫైవాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 500మంది యోగా సాధకులతో ఆస నాలు వేయించేందుకు ఏర్పాట్లు చేశారు.ఈమేరకు ఫైవాక్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు రాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా స్టేడియంలో చదును చేయడం, చెత్తాచెదారం తొల గించడం లాంటికార్యక్రమాలు చేపట్టారు.శుక్రవారంఉదయం5గంటల నుంచి యోగా ఆసనాలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణం నుంచి వీలైనంత ఎక్కువ మంది పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.

**హెల్త్ ఫర్ యోగా, వెల్త్ ఫర్ యోగా..**



యోగసాధనతో శరీరంతోపాటు మనస్సు కూడా ప్రశాంతంగా కులమత సంకుచితత్వం వద్దు. హెల్త్ ఫర్ యోగా, వెల్త్ ఫర్ యోగా. ప్యూరిటీ ఆఫ్ బాడీ, ప్యూరిటీ ఆఫ్ మైండ్ యోగాసాధన తోనే సాధ్యం. తమ పిల్లలకు చిన్ననాటి నుంచి యోగాసాధన చేయించాలి.యోగ్ సాధన, ప్రాణ్ సాధన చేయాలి.ప్రతి రోజు యోగ్ సాధన, ప్రాణ్ సాధన ఉంటే భారత్ విశ్వ గురువు అవుతుంది.

**- డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, యోగా సాధకుడు,గురువు, జడ్చర్ల**

## గట్టు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కేటి మల్లేష్




**గద్వాల ప్రతినిధి,జూన్20 ప్రభాతవార్త:** గట్టు ఎస్సైగా కేటి మల్లేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు .సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ కేటి మల్లేష్ ని ఘనంగా సన్మానించి ,గట్టు పోలీసులు స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఎస్సైగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కేటి మల్లేష్ ను స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసులు శాలువాతో పాటుగా పూలమాలలతో సన్మాంచి స్వీట్లు తినిపించారు .ఈయన గతంలో వనపర్తి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ డిపార్ట్మెంట్ లో ఎస్సైగా పనిచేసి గట్టు మండలంకు ఎస్సైగా బదిలీపై వచ్చినట్లు సమాజారం .ఇక్కడ పనిచేసిన ఎస్సై నారాయణ పేట జిల్లాకు బదిలీ అయినట్లు వారు తెలిపారు . ఈకార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్, తులసి రెడ్డి కానిస్టేబులు నరసింహ ,భీమేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్

**పెద్దమందడి, జూన్ 20 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా మంగంపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాస్ గౌడ్‌ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నియమించారు. శ్రీనివాస్ గౌడ్ పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన వ్యక్తి గత 5 సంవత్సరాల క్రితం పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగంలో చేరిన శ్రీనివాస్ గౌడ్ చిలకటోనిపల్లిలో గత 3 సంవత్సరాల పాటు పని చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే స్వంత గ్రామమైన మంగంపల్లి పంచాయతీ కార్యదర్శి పని చేస్తున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి తన వ్యక్తి కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్‌ను నియమించాలని డీపీఓను కోరడంతో శ్రీనివాస్ గౌడ్ ను వ్యక్తిగత కార్యదర్శిగా నియమించారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మధూసుదన్‌రెడ్డి

**కొత్తకోట జూన్20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మా వంతు సహకారం కృషి ఉంటుందని ఎమ్మెల్యే కలెక్టర్ కు చెప్పారు. అనంతరం కొత్తకోట, మదనాపురం మండలలా అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్రఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శికృష్ణారెడ్డి, కొత్తకోట కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి, మాజీ జడ్పిటీసి బాబు, చర్లపల్లి, శేఖర్‌రెడ్డి,శివరాములు, నరేందర్ రెడ్డి, షఫి, సుభాస్ పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## ఆల్బెండజోల్‌తో సంపూర్ణ ఆరోగ్య: ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట,జూన్ 20 ప్రభాతవార్త:** నులిపురుగుల వల్ల రక్తహీనతతో బాధపడుతూ బలహీనంగా ఉన్న బాలలకు ఆల్బెండజోల్ మాత్ర వేయిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలికవసతులతో పాటునాణ్యమైన విద్యనందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రజక కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

**చిన్నంబావి,జూన్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో చిన్నంబావి మండల ఎంపిపి సోమేశ్వరమ్మ, మండల జడ్పీటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ నరసింహారెడ్డిలు గురువారం రజక సంఘం కమిటి భవనం ప్రారంభించారు. రూ. 5 లక్షల ప్రభుత్వ నిధులతో రజక సంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణానికి వ్యక్తిగతంగా మరికొన్ని నిధులు 8 లక్షలు సొంతంగా మండల ఎంపిపి తిమ్మారెడ్డి సోమేశ్వరమ్మ ఖర్చుచేసి మొత్తం 13 లక్షల రూపాయలతో కమిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని ఎంపిపి స్వగ్రామంలో రజకులకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని మండల జడ్పీటిసి వెంకటరమణమ్మ పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడంలోనే తనకు ఆనందమని పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం రజక సంఘం కమిటి ఆధ్వర్యంలో ఎంపిపి, జడ్పీటిసి, సింగిల్ విండో ఛైర్మన్ నరసింహారెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల జడ్పీటిసి కెసిరెడ్డి వెంకట్రావమ్మ, చిన్నారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పల్లె మద్దిలేటి, రామస్వామి రిటైర్డ్ ఉపాధ్యాయులు మోహన్ స్థానిక రజక సంఘం అధ్యక్షుడు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్20 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని వార్డు 37 (సద్దలగుండు)కు చెందిన ఫర్హానా బేగం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆమెకు చికిత్స నిమిత్తం రూ. 1,30,000ల ఎల్‌ఓసి కాపీని ఫర్హానాబేగం భర్త షేక్ అబీబ్‌కు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, షేక్ హబీబ్ పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**ఇటిక్యాల,జూన్ 20 ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం విద్యార్థులలో రక్తహీనత లోపించకుండా ఉండేందుకు పిల్లల ఎదుగుదలకు నులిపురుగులను నివారించడం కోసం జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో బాగంగా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్‌వాడి కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల్లోపు వారికి గురువారం మొదటి రోజు 13 వేల036 విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపణీ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. మొదటి రోజు మిగిలిపోయిన వారికి ఈనెల 27న నులిపురుగుల మాత్రలు పంపిణీ చేపట్టనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. మండలంలో1 నుండి 19 సంవత్సరాల్లో వారు 15 వేల 496 మంది ఉండగా మొదటి రోజు 13,036 మందికి మాత్రలు వేసినట్లు తెలిపారు.

**లింగాల,జూన్ 20 ప్రభాతవార్త:** ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రషీద్ అహ్మద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల, యుపిఎస్ కోమటికుంట పాఠశాల, అప్పాయిపల్లిలో వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగులనునివారిస్తేనే పిల్లలుఆరోగ్యంగా ఉంటారన్నారు. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వరకు మాత్రలు వేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజిలాల్, ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది యాదగిరి, సలేశ్వరం పాల్గొన్నారు.

**మాగనూరు,జూన్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పెగడబండ గ్రామంలో గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఎంఎల్‌హెచ్‌పి సంతోషి, ఎఎన్ఎం వేదవతి, ఆశ కార్యకర్త వెంకటమ్మలు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులునరేందర్, శ్రీవిద్య,మధ్యాహ్నభోజనసిబ్బంది ఉన్నారు.

**వెల్దండ, జూన్ 20 ప్రభాతవార్త:** నులి పురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యంమెరుగ్గా ఉంటుందని ఎంఈఓశంకర్‌నాయక్, వైద్యాధికారిణి స్వరూప అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నులిపు రుగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఎంఈఓ శంకర్‌నాయక్, వైద్యాధికారిణి స్వరూప, ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డిలు ప్రారంభించి చిన్నారులకు నులిపురుగుల మాత్రలనుఅందించారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు మురళి, మనోజ్; లక్ష్మణ్, జహంగీర్‌బీ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు ఉన్నారు.

**అడ్డాకుల,జూన్20 ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల దినం సందర్భంగా అడ్డాకుల పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ డా. ప్రవళిక, ఎంపిపి నాగార్జునరెడ్డి విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డా. ప్రవళిక మాట్లాడుతూ చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు నులిపురుగులని, పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తి హీనులుగా మారుస్తాయన్నారు. ఎంపిపి మాట్లాడుతూ పిల్లలకు, విద్యార్థులకు నులిపురుగుల నివారణకు మాత్రలను ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్, ఎంపిటిసి రంగన్నగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, భద్యనాయక్, ఎఎన్ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దుకాణాల నుంచి నమూనాల సేకరణ

**లింగాల,జూన్ 20 ప్రభాతవార్త :** ఎరువుల విత్తన వ్యాపార దుకానాల నుంచి నమూనాలు సేకరించి విత్తన పరీక్ష కేంద్రానికి పంపిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువుల విత్తన వ్యాపార దుకానాల నుంచి నమూనాలు సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వానాకాలంలో ఎరువులు నాణ్యతా ప్రమాణాలు పరీక్షించేందుకు నమూనాలు సేకరించడం జరిగిందని తెలిపారు. సేకరించిన నమూనాలను పరీక్ష చేయడానికి హైదరాబాద్‌లోని మలక్‌పేటలో ఉన్న ఎరువుల విత్తనపరీక్ష కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు. విత్తనాలలో మొలక శాతం, ఎరువుల పోషకాలలభ్యత, నాణ్యతా ప్రమాణాలు చూస్తారని తెలిపారు. పరీక్షల ఫలితం అనంతరం సంబంధించిన విత్తన ఎరువుల దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**ఇటిక్యాల,జూన్20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగాపురం గ్రామానికి చెందిన వడ్డె సుంకన్న అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అలాగే అదే గ్రామానికి చెందిన వడ్డె మద్దిలేటి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళం ట్రస్టు ఛైర్మన్ పోతురాజు సోమనాద్రి చాగాపురం గ్రామానికి చేరుకుని సుంకన్న భౌతిక కాయానికి నివాళులర్పించారు. అలాగే వడ్డె మద్దిలేటి అంత్యక్రియలు బుధవారం ముగియగా ఆ కుటుంబాన్ని ట్రస్టు ఛైర్మన్ సోమనాద్రి పరామర్శించి ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దీంతో రెండు బాధిత కుటుంబాలకు కలిపి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాక కొండేరు గ్రామంలో బోయ భీమన్న అనారోగ్యంతో మృతి చెందారు. వీరి వెంట చాగాపురం ఎంపిటిసి రాముడు, వెంకటస్వామి,రాముడు, కేశన్న,రామాంజనేయులు, పరశురాముడు, బీచుపల్లి,జాకీర్‌భాష,చిన్న వెంకటన్న, లక్ష్మన్న, ఎల్లప్ప, బలరామడు, తిమ్మప్పగౌడ్, విశ్వనాథం పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విధిగా ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి

**ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి జూన్ 20 ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించి తెలుగు, ఆంగ్లం ఒకే పుస్తకం లో ఉండే విధంగా పాఠ్యపుస్తకాలు సైతం పంపిణీ చేసిందని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో ఇంకా తెలుగులోనే బోధించడం వల్ల పేద కుటుంబాలు సైతం వారి పిల్లలు ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవాలని కాన్వెంట్ స్కూల్‌కు పంపిస్తున్నారని అన్నారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ గోపాల్ పేట మండలంలో పర్యటించి మిషన్ భగీరథ నల్లాల ఇంటింటి సర్వే,అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి, గోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వనపర్తి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. గోపాల్పేట మండలం ఈదమ్మ గడ్డ ప్రాథమిక పాఠశాలలో సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశ్శాల పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న పాఠశాల ప్రధానో పాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు నుండి కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే నమోదు ఉండటం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నమోదు తక్కువగా ఉండటానికి కారణం అడుగగా తల్లిదండ్రులు వారి పిల్లలను ఆంగ్ల మధ్యమంలో చదివించడానికి కాన్వెంట్ స్కూల్ కు పంపిస్తున్నారని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మధ్యంలో బోధించాలని సర్కులర్ వచ్చినప్పటికి ఇంకా ఇక్కడ తెలుగు మాష్యమంలోనే బోధించడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే మధ్యమంలో బోధించేందుకు సిద్ధం కావాలని అదేవిధంగా విద్యార్థుల నమోదు కనీసం 50 మంది ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఇంటింటికి తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు రప్పించాలని అన్నారు. అనంతరం గోపాల్ పేట గ్రామంలో బి.సి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ కేవలం 14మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని తెలియడంతో కలెక్టర్ విస్మనియం చెందారు. అన్ని సౌకర్యాలు కల్పించి ఆంగ్ల మాధ్య



మంలో బోధించినా విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉండటం పై మండల విద్యా అధికారి పై అగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

●గోపాల్‌పేట వైద్య శాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ ఉపస్థితి ఉన్న వైద్య సిబ్బంది, నర్స్‌లు ఇతర సిబ్బందిపై ఆరా తీశారు.24 గంటలు హాస్పిటల్ తెరచి ఉంటుందా, వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ స్టెర్ రూమ్‌లను పరిశీలించి మందుల స్టాక్ రిజిస్టార్ తో పాటు మందులను తనిఖీ చేశారు. నెలలో జరుగుచున్న ప్రసవాల సంఖ్య ఈ.డి.డి బర్త్ ప్లాన్ 102 సేవల వినియోగం, ఎక్కువగా ఎలాంటి బాధలతో వస్తారు వారికి ఇస్తున్న మందులు ఎంటి అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సేవల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు 24 గంటలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. జడ్పిసిఈఓ యాదయ్య, డి.ఎల్.పి.ఓ రఘునాథ్‌రెడ్డి, టిఎస్‌డబ్ల్యుఐడిసిఇంజనీర్ శ్రీనివాస్,గోపాల్‌పేట యంఈ.ఓ శ్రీనివాస్ గౌడ్ తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**వివస్త్రను చేసి.. జననాంగాలపై కారం పోసి**

# చెంచు మహిళపై అత్యంత పాశవిక దాడి

- పది రోజులుగా గదిలో బంధించిన వైనం
- నాగర్‌కర్నూల్ జిల్లా మొలచింతలపల్లిలో ఘటన ఆలస్యంగా వెలుగులోకి..
- నిందితులను కఠినంగా శిక్షిస్తాం : మంత్రి జూపల్లి కృష్ణారావు



బాధిత మహిళ ఈశ్వరమ్మ

**మహబూబ్‌నగర్ బ్యూరో,కొల్లాపూర్ జూన్ 20 ప్రభాతవార్త:** పది రోజులుగా ఓ చెంచు మహిళను గదిలో నిర్బంధించి పాశవికంగా దాడి, చిత్రహింసలకు గురి చేసిన ఘటన నాగర్‌కర్నూల్ కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన బండి వెంకటేష్, బండి శివల దుశ్చర్యలను యావత్ సమాజం ఖండించింది. గత కొన్నేళ్లుగా చెంచు మహిళ వ్యవసాయ భూమిని సైతం కౌలు పేరుతో అనుభవిస్తూ భార్యా భర్తలను వెట్టి చాకిరి చేయించుకుంటూ సదరు మహిళపై దాడికి పాల్పడడం జరిగింది.గత కొన్ని రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి ఈశ్వరమ్మ పని చేయడంలేదని భావించిన వెంకటేష్, శివలు ఈశ్వరమ్మను ఇంట్లో బంధించి కర్రతో వాతలు పెట్టి, మర్మావయవాలపై కారం చల్లి దాడి చేసిన సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. భర్తకు తెలియకుండా భార్యను చిత్రహింసలకు గురి చేసిన ఈ సంఘటన జిల్లాలో సంచలనం రేపింది.పలువురు ప్రజా సంఘాలు, అధికారులు, బాధిత మహిళనునిందితుల చెర నుంచి విడిపించి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి దర్యాప్తు కొనసాగుతుంది. దుస్సంఘటనకు పాల్పడిన వారిపై న్యాయపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**చెంచు మహిళపై దాడి ఘటనపై మంత్రి జూపల్లి సీరియస్**



నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లి గ్రామంలో గిరిజన చెంచు మహిళ ఈశ్వరమ్మపై గ్రామానికి చెందిన కొందరు అమానవీయంగా ప్రవర్తించిన ఘటనపై రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌కు ఫోన్‌చేసి కేసు పురోగతిపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరా తీశారు. ఇలాంటి పాశవికదాడులకు ఎవరు పాల్పడినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ మంత్రికి వివరించారు. అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేసి,కఠిన చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రక్తదానం కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం..

**అమరచింత జూన్ 20 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల మరో ప్రాణాలు కాపాడానికి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మఖ్తల్, వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్‌ఖాన్‌తో కలిసి మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి ప్రారంభంచారు. అలాగే పట్టణంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ జన్మదినం సందర్భంగా పట్టణంలో డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్‌ఖాన్ నివాసంలో కేశం నాగరాజుగౌడ్ ఎమ్మెల్యేతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథంతో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి గ్రామాలలో యువకులు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణదాతలుగా ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. అలాగే మఖ్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించిన పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, శేషం నాగరాజుగౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలుతెలుపుతున్నారని ఆయన అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ అమలు



అమరచింత రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పల్లెకు ప్రతి గడపకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు.అలాగే పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలకు ఉమ్మడి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విష్ణు,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్,ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులురవికాంత్, ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, మహిపాల్, కమలాకర్‌గౌడ్, మైనార్టీసెల్ అధ్యక్షులుతౌఫిక్,ప్రభుదాస్, అక్షర స్కూల్ నాగేష్, ప్రకారం,బిసిరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 20 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాల పంపిణీ కొనసాగుతున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. గురువారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలు గ్రూపుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠ్య పుస్తకాల పంపిణీ వివరాలు తెలిపారు. జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పాఠ్యపుస్తకాల పంపిణీ చేపట్టారని, ఆయా కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా తెలుగు అకాడమీ నుండి పాఠ్యపుస్తకాలు కళాశాలలకు నేరుగా అందజేయబడ్డాయని వాటిని గ్రూపుల వారిగా విభజించి కళాశాలల లైబ్రేరియన్లు లేదా ఇంఛార్జిలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి డిఐఈఓ డా. శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఉచిత పాఠ్య పుస్తకాలు కేవలం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మాత్రమే ఇవ్వబడతాయని, రాష్ట్ర ప్రభుత్వంతెలుగు అకాడమీ ద్వారా నేరుగా కళాశాలలు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుందని అన్నారు. రెండం సంవత్సరం మొత్తం 3426 మంది విద్యార్థులకు, ప్రథమ సంవత్సరం దాదాపు 5500 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నుజ్జత్, అధ్యాపకులు మాధురి, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్ అలీ పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న డిఐఈఓ శ్రీధర్ సుమన్

# చెంచు మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**చెంచుల లోకం రాష్ట్ర అధ్యక్షులు కాట్రాజు శ్రీనివాసులు**

**లింగాల,జూన్ 20 ప్రభాతవార్త:** చెంచు మహిళపై పాశవికంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని చెంచుల లోకం రాష్ట్ర అధ్యక్షులు కాట్రాజు శ్రీనివాసులు అన్నారు. గురువారం ఈ సందర్భంగా చెంచుల లోకం రాష్ట్ర అధ్యక్షులు కాట్రాజు శ్రీనివాసులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతపల్లి గ్రామంలో బాధితురాలు చెంచు మహిళ ఈశ్వరమ్మ భర్త ఈదన్న తన వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. కౌలు తీసుకున్న వ్యక్తి చెంచు మహిళ ఈశ్వరమ్మ భర్త ఈదన్నను కూలీ పనుల కోసం తన వద్దనే ఉంచుకుని పనులు చేయించుకున్నాడు. అనుకోకుండా ఒకరోజు భార్యా భర్తల మధ్య గొడవ జరగడంతో ఈశ్వరమ్మ తన పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఈశ్వరమ్మ కూలీ పనులకు రావడం లేదని వెంకటేష్ తన పుట్టింటికి వెళ్లి తీసుకొచ్చి తన దగ్గరలోని గదిలో బంధించి పాశవికంగా చేశాడు. గదిలో బంధించి తన ఇష్టం వచ్చినట్లుగా దాడిచేసిన వారిని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెంచులోకం మండల అధ్యక్షులు మహేష్, ఐటిడిఎ నాయకులు మోగుతాలు, ఈశ్వర్, సళేశ్వరం, సిడిసి అధ్యక్షులు సునిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెంచులోకం రాష్ట్ర అధ్యక్షులు కాట్రాజు శ్రీనివాసులు

## కామ్రేడ్ తారక్‌నాథ్‌కు ఘన నివాళి

**- సత్యేశ్వర ఆశ్రమంలో అన్నదానం చేసిన ఎస్‌బిఐ ఉద్యోగులు, సిబ్బంది**




**జడ్చర్ల, జూన్ 20, ప్రభాతవార్తః** స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ ఫౌండేషన్ యూనియన్ వ్యవస్థాపకుడు కామ్రేడ్ తారక్‌నాథ్‌కు ఎస్‌బీఐ ఉద్యోగులు, సిబ్బంది, ఘన నివాళిఅర్పించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియి యూనియన్ హైదరబాద్ సర్కిల్, జడ్చర్ల పరిధిలోని ఎస్‌బీఐ బాదేపల్లి, సిగ్నల్‌గడ్డ, హౌసింగ్ బోర్డు, బాలానగర్,రాజాపూర్,కేశంపేట, మిడి జ్జల్, ఆమన్‌గల్, ఉడిత్యాల, కందూరు, వెల్జాల శాఖల మెంబర్స్,యూనియన్ సభ్యులు కలిసి గురువారం జడ్చర్లలోని సత్యేశ్వర ఆశ్రమంలో పండ్లు, స్వీట్లు, పంపణీ చేశారు. అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు.

## సీఎంఆర్ నిర్ణీత గడువులోగా ఇవ్వాలి

●నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూన్20 ప్రభాతవార్త:** వర్షకాలం యాసంగి 2022-23 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను (సీఎంఆర్) ఈ నెల 26వ తేదీ లోపు అందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ కె.సీతా రామారావుతో కలిసి సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ లోపు రైస్ మిల్లర్లు బియ్యం అందించి ఎఫ్‌సీఐకి పంపాలని, ధాన్యం నిల్వలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. 2022-23 వర్షకాలంకు సంబంధించి 93268 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌కు గాను నేటికి 75853 మెట్రిక్ టన్నుల బియ్యం సీఎంఆర్ ప్రభుత్వానికి చెల్లించగా, 17415 మెట్రిక్ టన్నుల బియ్యం చెల్లించాల్సి ఉందన్నారు. అదే విధంగా 2023-24 వర్షకాలంకు సంబంధించి 49048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌కు గాను నేటికి 7192 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ప్రభుత్వానికి చెల్లించారని, 41856 మెట్రిక్ టన్నుల బియ్యం చెల్లించాల్సి ఉందని, నిర్ణీత గడువు లోగా బియ్యాన్ని అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. మిల్లర్లతో తిరిగి సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామికుమార్, బియ్యం సేల్ సప్లై మేనేజర్ బాలరాజు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, రైస్ మిల్లర్స్ తదితరులు ఉన్నారు.

**జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సన్మానం...** జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. రైస్ మిల్లర్స్ తరుపున జిల్లా కలెక్టర్‌కు పూర్తి సహయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రభుత్వానికి అందించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ

**గద్వాల ప్రతినిధి,జూన్ 20 ప్రభాతవార్త:** జోగులాంద గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జెడ్పి చైర్ పర్సన్ ,కాంగ్రెస్ పార్టీ గద్వాల్ ఇంచార్జీ సరిత తో కలిసి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.అనంతరం ఏరియా ఆసుపత్రి సుపర్డెంట్ నవీన్ క్రాంతి ,వైద్యసిబ్బందితో రివ్యూ నిర్వహించి ,ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు,వస్తు సామగ్రి పరికరాలు పట్ల ,వైద్య సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గాను కృషి చేస్తోందని .వైద్య సిబ్బందితమ పనితీరు మార్చుకొనిప్రజలకుఅందుబాటులో ఉండి సేవ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు

## స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**వెల్దండ, జూన్ 20 ప్రభాతవార్త:** పోటీ ప్రపంచంలో విద్యార్థులను సాంకేతిక విద్యను అత్యాధునిక పద్ధతుల్లో అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని సీఎం రేవంత్‌రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గానికి మంజూరు చేయడంతో దాదాపుగా 100 ఎకరాల స్థలంలో నిర్మించబోతున్న యూనివర్సిటీ స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండల పరిధిలోని చెర్కూర్, పెద్దాపూర్ గ్రామాల్లో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. చెర్కూర్‌లోని సర్వే నెంబరు 473లో 332 ఎకరాలు, పెద్దాపూర్‌లో 34 సర్వే నెంబరులో 24 ఎకరాల 13 గుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ త్వరితగతిన ప్రభుత్వ భూమిని పరిశీలించి ప్రభుత్వానికి నివేధిక అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీను నాయక్, తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ రవి, సర్వేయర్ అనసూయ, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, జూన్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన వారణాసి పెద్దయ్య అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మల్లయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, రమేష్, శ్రీశైలం, రవి, మల్లయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి ఆర్థిక సాయం

**వెల్దండ, జూన్ 20 ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలానికి చెందిన చాకలి శ్రీను తలకొండపల్లి చౌరస్తాలో రోడ్డు ప్రమాదంలో గాయపడి వెల్దండ మండల కేంద్రంలోని యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద బాధితుడికి ఉప్పల చారిటుబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తన వంతు సహాయంగా ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు రూ.21వేలను అందించారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## రాచూర్ గ్రామానికి బస్సును పునరద్ధరించాలి

**వెల్దండ, జూన్ 20 ప్రభాతవార్త:** మండలంలోని రాచూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కల్వకుర్తి నుంచి రాచూర్, కుప్పగండ్ల మీదుగా ఆమనగల్లు వరకు బస్సును ప్రారంభించాలని కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిణికి కాంగ్రెస్ నాయకులు పడకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి ఉదయం, సాయంత్రం వేళలల్లో బస్సును నడిపి విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందులు తొలిగేలా చూస్తామని హామీ ఇచ్చారని వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేయించాలి

**జడ్చర్ల మున్సిపల్‌చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి**

**జడ్చర్ల,జూన్ 20 ప్రభాతవార్త:** నులి పురుగుల నిర్మూలన కోసం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేయించాలని జడ్చర్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన రోజు సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్ 8వ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు నులిపురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు పాఠ్య పుస్తకాలను,స్కూల్ యూనిఫాం అందజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో సెంటుపాల్ స్కూల్లో అదేవిధంగా రాజీవ్‌నగర్ కాలనీ అంగన్‌వాడి సెంటర్‌లో విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రలు వార్డు కౌన్సిలర్ సతీష్ వేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు షాహదా, జ్యోతి, ఆశావర్కర్లు సునిత, విజయలక్ష్మి, మంగమ్మ, అంగన్‌వాడి టీచర్ పెంటమ్మ, ఆయా లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ 11వ వార్డులో మైనార్టీ గురుకుల బాలికల స్కూల్లో కౌన్సిలర్ బి. జ్యోతి కృష్ణారెడ్డి విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.